


# నీతుల రెండు నాల్కలు

వీరభద్రరావ్ పమ్మి

**అర్థంలేని ఉపోద్ఘాతం:**

రామచంద్రం మంచివాడు. రామచంద్రం మెతకవాడు. రామచంద్రం నీతి, నిజాయతీ ఉన్నవాడు. రామచంద్రం దేశభక్తి కలవాడు. రామచంద్రం బాధ్యతాయుతమైన ఉద్యోగి. రామచంద్రం తల్లిదండ్రులకు మంచి కొడుకు. అత్తమామలకు మంచి అల్లుడు, భార్యకు చక్కని భర్త. పిల్లలకి ప్రేమాభిమానాలు కల తండ్రి, పక్కింటి వాళ్ళకి మంచి నైబర్....రామచంద్రం తెలివైనవాడు.

ఇతన్నీ రామచంద్రం మీద రామచంద్రునికున్న అభిప్రాయాలు.

రామచంద్రునికి ఎప్పుడొగాని కోపం రాదు. వస్తే-వస్తే "ఆయనేం చేస్తారో ఆయనకే తెలియదు," ఇది రామచంద్రం సహధర్మాచారిణి సుశీల అభిప్రాయం. ఆమెకు భర్తంటే ప్రేమ, అభిమానమే కాదు- భక్తి గౌరవం కూడా ఉన్నాయి.

"నేను సాధ్యమైనంత వరకు ఏ విషయమూ పట్టించుకోనండి.... పట్టించుకున్నానా? పగ బట్టేస్తాను....పగబట్టానా.... తాచుపాము సరిపోదు నాకు..... ఐ- ఐ విల్ సీది ఎండాఫిట్ ...."

అని రామచంద్రం చాలామంది దగ్గర చాలా సార్లు చెప్పాడు. అతనితో ఉనున్న వాళ్ళు ఆ మాటలు ఓపికగా విన్నారు కూడా.

అలాంటి రామచంద్రం ఓ విషయం పట్టించుకున్నాడు. పట్టించుకుని ఊరుకోలేదు. పగబట్టి బుసకొట్టాడు. బుసకొట్టేసి ఊరుకోలేదు, 'కాటెప్పియగల్ను.' అని ఋజువు చెయ్యదల్చుకున్నాడు.

అసలదంతా ఎలా జరిగిందంటే....

o o o

రామచంద్రం రాష్ట్రరాజధానీ నగరంలో ఒనానొక గవర్నమెంటాఫీసులో ఓ రకం భిన్నసైజు ఆఫీసరు. అతనికి చిన్నప్పట్నుంచి కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు, విశ్వాసాలు ఉన్నాయి.

అతనికి ఈ దేశం పాడైపోతోందని బాధ ఉంది. ఈ దేశం పాడైపోడానికి సగం చదువుకొని రాజకీయ వేత్తలైతే- సగం చదువుకున్న ఉద్యోగస్థులని అతనికి దృఢమైన అభిప్రాయం ఉంది. ఈ దేశం పాడైపోకుండా రక్షించాల్సిన బాధ్యత అందరి మీదా ఉందని అతని నమ్మకం.

రామచంద్రం పేపరురోజూ ఆసాంతం చదువుతాడు, వార్తలన్నీ శ్రద్ధగా ఆకళింపు చేసుకుంటాడు. దేశాన్ని పట్టిపీడిస్తున్న పెద్దరోగం లంచగొండి తనమని అతని విశ్వాసం. లంచగొండి తనాన్ని పేకలోతుగా తప్పెట్టేస్తేగాని దేశం బాగుపడదని అతని ఉద్దేశ్యం.

ఎవరేనా దేశం గురించిగాని, లంచగొండి తనం గురించిగాని అతని దగ్గర ఎత్తారా?..... అతను చెలరేగి పోతాడు. పెద్దపెద్ద మాటలు ఉపన్యాసించి గంభీరంగా ఉపన్యాసం లాంటిది ఇస్తాడు. చివర్న ఓ రకమైన వేదాంత ధోరణిలోకి వెళ్ళిపోతూ, శూన్యం లోకి చూస్తూ ఎంతో చరిత్రవున్న దేశం మనది. మన ఔన్నత్యాన్ని జాతి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పవిత్రమైన బాధ్యత మనందరి మీదా ఉంది." అని ముగిస్తాడు. అతని ఉపన్యాసం విన్నవాళ్ళు "తెనెపట్టు లాంటి వాడ్రా" బాబూ! అనవసరంగా కదిపాం. కుట్టేసాడు" అనుకుంటారు.

అలాంటి రామచంద్రం ఓసారి చుట్టాలింట్లో పెళ్ళికని ఊరెళ్ళాడు. ఆ ఊరికి నలభై మైళ్ళ దూరంలో ద్వారకా తిరుమల అనే పుణ్యక్షేత్రం వుంది. దాన్నే చినతిరుపతి అని కూడా అంటారు. తీరా పెళ్ళికి వెళ్ళాక అతని భార్య "ఇంత దూరం ఎలాగూ వచ్చాం కదా! చినతిరుపతి వెళదాం. చిన్నాడికి పుట్టు వెంట్రుకలు తీయిద్దాం" అంది.

ఆ పుణ్యక్షేత్రానికి తనెప్పుడూ వెళ్ళని కారణంగాను సహజంగా దైవభక్తి కలవాడు కవడంచేతనూ- ఒకే అన్నాడురామచంద్రం.

ఆ ఊర్నుంచి చినతిరుపతికి ఎకాఎకి బస్సులున్నాయి. మొదటి బస్ ఉదయం నాల్గున్నరకు బైల్దేరుతుంది. పెందరాళే స్నానాదులు ముగించి కుటుంబంతో సహా బస్‌స్టాండుకి చేరుకున్నాడు రామచంద్రం.

వాళ్ళు ఎంతసేపు నిలుచున్నా బస్ రాలేదు. ఆలస్యం రామచంద్రానికి చికాకు తెప్పించింది. కూర్చోడానికి ఏవీలేని ఆ బస్టాండులో నిలబడి నిలబడి విసుగెత్తిపోయింది. చివరకి అరగంటలకి బస్‌షెడ్ నుంచి బస్టాండుకి వచ్చింది, ఆర్టీసీవారు 'ప్రజా సేవయే మా కర్తవ్యం' అని ధైర్యంగా రాసుకోవడం ఆశ్చర్య మనిపించదతనికి.

వచ్చినబస్ ఆర్టీసీ సంస్థ పెట్టినకొత్తలో కొన్నదంత వంత బోయింగ్ 747 విమానాన్ని తలదన్నేంత చప్పుడు చేసుకుంటూ వచ్చింది. అది నడుస్తుంటే దాని శాలాకు ప్రతి అవయవం కదుల్తోంది. ఏది ఎప్పుడు ఊడి కింద పడిపోతుందో అన్నట్టుగా ఉన్నాయి- దాని భాగాలు.

బస్ రావడం గంటన్నర ఆలస్యం కావడంలో రెండో బస్ కోసం వచ్చిన ప్రయాణీకులు కూడా ఈ బస్‌లోనే వెళ్ళిపోవడానికి నిర్ణయించుకున్నారు. రద్దీ పెరిగిపోయింది. క్యూలాంటివి మన జనానికి అలవాటు లేని విషయం కాబట్టి జనం తోసుకోవడం మొదలెట్టారు.

రామచంద్రం పెళ్ళాం, ఇద్దరు పిల్లలు. ఓ బ్యాగ్. మరో క్యారేజీ బుట్టతో సహా బస్సెక్కాలి. చూస్తే చాలా యాతనగా ఉంది. అయినా బలాన్ని, ధైర్యాన్ని, గుండెనీ కూడదీసుకుని 'సాహసము సేయరా-డింభకా-' అనుకుని తోసుకుని బస్సెక్కేశాడు. అంతే వాకుగా ఓ సీటు సంపాయించి పక్కనే ఖాళీ కూర్చోదాని బ్యాగ్‌పెట్టి సీటు రిజర్వు చేసాడు. కిటికీ లోంచి పిల్లల్ని అందుకున్నాడు, తర్వాత పెళ్లాం బస్సెక్కి కూర్చుంది. రామచంద్రానికి ఉద్యోగం వచ్చినప్పుడు గాని, పెళ్లయినప్పుడు గాని, ప్రమోషన్ వచ్చినప్పుడుగాని కలగనంత ఆనందం కలిగింది. జీవితంలో ఏదో సాధించామన్న తృప్తి కలిగింది.

బస్ జనంతో కిటకిట లాడిపోతోంది. అంత భారాన్ని మోయలేనట్టుగా కీచు చప్పుడు చేస్తూ బైల్దేరింది. డ్రైవర్ బస్‌ని ఊరు చివరికి తీసికెళ్ళి ఆపేసాడు.




సెక్స్ సమస్యల భయాందోళనలను పారద్రోలే డా॥సమరం రచన

▲ గర్భం రాకుండా ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? వాటిలో రకాలేమిటి?
▲ వేసక్టమీ, ట్యూబెక్టమీలంటే ఏమిటి? వాటివల్ల నష్టాలున్నాయా?
▲ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లవల్ల ఒళ్ళు వస్తుందా? లైంగిక అసమర్థత కలుగుతుందా?
▲ సున్తీ అంటే ఏమిటి? సున్తీ చేయిస్తే సుఖవ్యాధులురావా?
▲ స్త్రీ పురుషులమధ్య స్వజాతి లైంగిక సంబంధాలు
▲ ఎలా సాధ్యం? వారికి కలిగే తృప్తి ఎలా వుంటుంది?
▲ ఆల్కహాలు కామ సామర్థ్యాన్ని పెంచుతుందా?
▲ వశీకరణ మందులు అంటే ఏమిటి?
▲ రేప్ జరిగిందని నిర్ధారణ ఎలా?
▲ వేశ్యవలన లైంగిక తృప్తి ఎక్కువా?
▲ ఏ వయసులో పురుషులలో కామ సామర్థ్యం తగ్గుతుంది? ఏ మందులు వాడాలి?
▲ వివాహానికి పూర్వం లైంగిక సంబంధాలను గురించి మంచి చెడ్డలు.

ఇలాంటి 173 సెక్స్ సమస్యలను వివరంగా తెలుసుకోటానికి సెక్స్-సైన్స్ నాల్గవభాగం చదవండి! వెల 10 రూ॥లు

ముందుగా మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి- లేదా అడ్వాన్స్ పంపిన వి.పి.పి. లో పంపగలము.

నవభారత్ బుక్‌హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-2


Sweet

కండక్టర్ టికెట్లు 'కొట్టడం' మొదలెట్టాడు. అందరికీ టికెట్లు 'కొట్టడ' పూర్తయితే కాని బస్ అక్కణ్ణుంచి కదిలేరదు.

రామచంద్రం దబ్బిచ్చి టికెట్లు తీసుకున్నాడు. అతనికి కండక్టరు నుంచి రూపాయి తిరిగి రావాలి అది ఇవ్వకుండా కండక్టరు "టికెట్ సార్.... టికెట్" అంటూ ముందుకెళ్ళిపోయాడు. రామచంద్రం ఒక్క క్షణం ఏమీ మాట్లాడలేదు. మరుక్షణం తేరుకుని "చిల్లర ఇవ్వలేదు" అన్నాడు.

కండక్టర్ అతనివైపో చూపు విసిరి "చిల్లర లేదు సార్!" అన్నాడు.

సరే-దిగేప్పుడు తీసుకుందాంలే అనుకున్నాడు రామచంద్రం.

బస్ బైల్దేరింది.

కండక్టర్ బస్‌ని ప్రతి ఊళ్ళో ఆపుతున్నాడు. ప్రతి చోటా బస్ ఎక్కే వాళ్ళేగాని దిగేవాళ్ల కవలబడ్డం లేదు. అప్పటికే పూర్ణ గర్భవతిలా ఉన్న బస్ ఇంక జనం ఎక్కడంలో మరీ దద్దీగా అయిపోయింది. నిలబడ్డ ప్రయాణీకులకి ఊపిరాడ్డం లేదు. పిల్లలయితే ఉక్కకి, జన సమ్మర్దానికి తట్టుకోలేక ఏడుస్తున్నారు. ఆడాళ్ల మగాళ్ళని రాసుకుంటూ నిలబడటానికి ఇబ్బందిగా ఫీలవుతున్నా తప్పదన్నట్టుగా నిలబడ్డారు. ఇదే అదనుగా కొందరు మగాళ్ళు దేవుణ్ని చూడ్డానికి వెడుతున్న విషయాన్ని, భక్తిని కాసేపు మర్చిపోయి-రక్తిని పొంద జూస్తున్నారు.

ఏ ఊళ్లో ఎవరు చెయెత్తినా సరే-డ్రైవర్ బస్ ఆపేస్తున్నాడు కండక్టర్ డోరు తెరిచి ఎక్కించేస్తున్నాడు. "లోపలికి జరగండయ్యా-" అని అరుస్తున్నాడు.

రామచంద్రం అలాంటి రూట్స్‌లో ఎప్పుడూ ప్రయాణం చెయ్యలేదు. మామూలుగా బస్టాపుల్లోనే ఆపకుండా-ప్రయాణీకుల మీద విసుక్కుని, కసురుకుని చిరాకు పడిపోయే కండక్టర్ మొగపెళ్ళి వారిని పెళ్ళికూతురు పెద్దన్నగారు ఆహ్వానించినట్టు పిలిచి మరీ ఎక్కించుకుంటున్నాడంటే అతనికి ఆశ్చర్యంగా ఉంది.

పుణ్యక్షేత్రానికి వెడుతున్న జనం కదాని ఎక్కిస్తున్నట్టున్నాడనుకుని అనుకున్నాడు, కండక్టర్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు.

- జ్యోతి



సెక్స్ సమస్యల భయాందోళనలను పారద్రోలే డా॥ సమరం రచన.


- యువతులలో హిస్టరియా ఎక్కువవుతోందా? ఏమిటి చికిత్స?
- స్త్రీ, పురుషులలో మానసిక సెక్స్ వైపరీత్యాలు ఏమిటి? వాటిని తప్పించుకోవడం ఎలా?
- భగ్న ప్రేమికుల బాధలు-మానసిక వ్యభిచారం?
- పతివ్రతలూ, ఏకపత్నీ వ్రతులూ; వీరి మనస్తత్వాలు ఎలా వుంటాయి?
- నగ్న చిత్రాలు స్త్రీలను ఆకర్షిస్తాయా?
- సెక్స్‌లో సెంచరీలు?
- అక్రమ సంబంధాలూ, సమస్యలూ?
- గ్రూప్ సెక్స్ అంటే ఏమిటి?
- కామ ప్రేరణకు కుక్కల కథలా?
- కామం ఎక్కువ, తక్కువల సమస్యలూ?
- కళాకారులకు కామం ఎక్కువా?
- వయసు మళ్ళిన స్త్రీల అలంకరణల్లోని అంతరార్థం?
- లైంగిక సాహిత్యం చదివేవారి మనస్తత్వం ఏమిటి?
- సెక్స్ స్పెషలిస్టులూ, వారి మోసాలూ!

జీవితంలో మీకు తెలియని ఇంకా 177 ముఖ్య సెక్స్ విషయాలకు వివరణ భాగం తప్పక

చదవండి! సెక్స్-సైన్స్ వెల. 10 రూ॥లు

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి- లేదా అడ్వాన్స్ పంపిన వి.పి.పి. లో పంపగలము.

నవభారత్ బుక్‌హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-2




కాని అంతలోనే....

"ఆకీడి తస్సారవ్వా- నాన్ని తెగ పుక్కేస్తున్నాడు. అసలే ఆడో ళ్ళు, పిల్లలు నలిగి పోతున్నారు."

"ఇదంతా జనం మీద ాలి కాదురా. టికెట్ కి అర్ధరూపాయి చొ ్చిన ఎక్కువ తీసుకుంటున్నాడు. మనదగ్గ కూడా పుచ్చు కున్నాడు."

"అయితే ఈ ఏళ ఈ సంపాదనా సాలా ఉంటాది."

"ఉంటాదిరా-కాని అం లో డ్రైవ ర్ కి వాటా ఉంటాది. అం కాదు- అన్ని బస్సుల్లో దూటికి ఏసి నం తు డిపోలో కూడా వాటా ఇయ్యాలంట.

వెనకెల సీట్లో వాళ్ళు నుకుంటున్న మాటలు విన్నాడు రామచం ం.

అతనికి గీతా రహస్యం అర్థమైనట్టు, కళ్ళకున్న పొరలు విడి పో యినట్టు అని ంచింది. తనకి రావల్సి రూపాయి ాపకం వచ్చింది.

రామచంద్రం వెంటనే ఓ నిర్ణయం తీసుకున్నాడు.

ం ం ం

మొదటి నాటిక:

బస్ చిన తిరుపతిలో ఆ ంది.

ప్రయాణీకులు ఒక్క క్కడే దిగు తున్నారు. కండక్టర్ అంద కన్నాముందు దిగి, ఓ పక్కన నుంచున్నా డు.

రామ చంద్రం పెళ్ళాం పిల్లల్ని దింపి వాళ్ళని ఓ పక్క నుంచమ ) చెప్పి- కండక్టర్ దగ్గర కెళ్ళాడు.

"నాకు రూపాయి రావా ."

రామచంద్రం మాటలకి కండక్టర్ ఉలిక్కి పడ్డాడు. అతన్ని వింతగా చూశాడు వంచెక కుని, చొ క్కా లే కుం డా, చెవిలో చుట్టతో పెంట పాడు నుంచెళ్ళిన మనిషిని పెన్సిల్వేనియాలో చూపినట్టు చూశాడు.

"మీ రు చిల్లర దుగుతారేంటండి. బస్సెంత రష్‌గా వున్నా అందర్నీ ఎక్కిం చుకున్నా కదా-" అన్నాడు కండక్టర్. అతని మాటల్లో గిల్ట్ లేదు. భయంలేదు చేయకూడని పని చేస్తున్నవాడి కంఠంలో, ఉండాల్సిన వణుకు లేదు.

"నేను నాలుగింటి కల్లా బస్టాండుకి వచ్చాను. ఆలస్యంగా వచ్చిన నీ బస్ కోసం కాచుకూర్చున్నాను. జనాన్ని తోసుకుని ఎక్కాను. సీటు సంపాయించి కూర్చున్నాను. ఇందులో నువ్ నాకు చేసిన ఉపకారమేమిటో తెలియడం లేదు. అంచేత నాకు రావాల్సిన రూపాయి ఇచ్చెయ్.... పైసా కూడా వదల్ను." రామ చంద్రం ఖచ్చితంగా చెప్పాడు.

కం డ క్ట ర్ సమర్థించు కుంటూనే ఉన్నాడు. అదక్కడ మామూలన్నాడు. మీకు తెలియదేమో ఈ రూట్లో ఎవరూ అలా అడగరన్నాడు. మీరల్లా రూపాయి కోసం క క్కు ర్తి పడకూడదన్నాడు. రూపాయి ఇవ్వనని తేల్చి చెప్పాడు.

రామచంద్రానికి చిత్రంగా ఉంది. గొడవ చూస్తున్న జనంలో ఒకరిద్దరు కండక్టర్ని సమర్థించారు.

ఇది మరీ చిత్రంగా ఉంది.

"నీ మీద కంప్లైంట్ చేస్తాను."

అన్నాడు రామచంద్రం

బస్.... అయిపోయింది.

రామచంద్రం కి దే శ ం జ్ఞాపకం వచ్చింది. అ వి నీ తి జ్ఞాపకం వచ్చింది. న్యూస్ పేపర్లన్నీ కళ్ళముందు కదిలాయి.

"ఇటూ ఇప్పుడు ఆయనేం చేస్తారో ఆయనకే తెలియదు."

జరుగుతున్నదంతా గమనిస్తున్న సుశీల అనుకుంది.

రామచంద్రనికి కోపం వచ్చింది.

రామచంద్రం పగబట్టాడు.

అతను కండక్టర్ వేపో చూపు విసి రాడు. కాదు-కాదు- కండక్టర్ని ఆచూపుతో కొట్టాడు. అ ది త న కి తగల్లేదన్నట్టుగా నవ్వాడు కండక్టర్.

"ఐవిల్ సీది ఎండాఫ్ ది గేమ్." రామ చంద్రం మనసులో అనుకున్నాడు. పైకి అనేశాడు. టికెట్లు జాగ్రత్తగా మడిచి పర్సులో పెట్టాడు. బస్‌నంబరు నోట్ చేసుకున్నాడు. జనమంతా అతన్ని వింతగా విచిత్రంగా చూశారు-

అతను కుటుంబంతో సహా గబాగబా కొండెక్కాడు.

ం ం ం

"రావోయ్.... శ్రీ రా మ చ ం ద్రా" అన్నాడు. మూర్తి తన మిత్రుణ్ని చూసి.

"నాపని ఏపయనట్టు-" రామచంద్రం పాయింట్‌లో కొచ్చేశాడు.

"ని జ ం గా తినేస్తున్నావుకదోయ్.... అయినా ఆఫ్టరాల్ ఓ కండక్టర్ మీదనీ కింత పగేమిటి?" మూర్తి అడిగాడు.

"నీకు అర్థంకాదు. వాడా వేళ చూసిన నిర్లక్ష్యపుచూపు నా కిప్పటికీ కళ్ళకి కట్టి నట్టుగా ఉంది........."

"పోనీ ఓ రూపాయి........"

"అదే పొరపాటు: ప్రతివాడూ ఇలాగే అనుకుంటున్నాడు. అందుకే........"

"ఆ పాపు. దేశం, ఎల్లలు, రాజ్యాంగం, నీతి, అవినీతి అని పురాణం చెప్తావ్..."

అని ఎవరికో ఫోన్ చేసాడు మూర్తి. ఫోన్ మాట్లాడాక రామచంద్రం కేసి తిరిగి....

"ఆ కండక్టర్ని సస్పెండ్ చేసారు. ఎంక్వయిరీ వేస్తారు." అన్నాడు.

రామచంద్రం ఆ నం దం ప ట్ట లే క పోయాడు.

"థాంక్యూఫర్ దిక్విక్ రెస్పాన్స్." అని

వెళ్ళిపోయాడు.

మరో నాలుగు నెలల తర్వాత కండక్టర్ మీద చేసిన ఆరోపణ ఋజువయినట్టు, అతనికి రెండు ఇంక్రిమెంట్లు ఆపివేసినట్టు రామచంద్రానికి తెలిసింది.

గట్టిగా ఊపిరిపీల్చాడు.

జీవితంలో ఏదో సాధించినట్టు రిలీఫ్ ఫీలయ్యాడు.

**రెండో నాలుక :—**

"మూతమ్మగారొచ్చి వారం రోజులైంది. అసలు మీరు వాడి వంక తే పట్టించుకోరా !" సుశీల వ్యంగ్యంగా అంది.

"అవును వచ్చాడు. ఫోన్ చేస్తున్నాడు. నిద్రపోతున్నాడు. అతనికా రెండు సుఖాలు నువ్వు చూస్తున్నావుగా !" అన్నాడు రామచంద్రం.

"అంతే వాడు అందుకే వచ్చాడనా మీ ఉద్దేశ్యం ?" సుశీల కోపం ప్రదర్శించింది.

"అది కాదు గాని……'

"ఏదో శాస్త్రం చెప్పినట్టుగా ఉంది, ఇళ్లో అక్కర్లేని విషయాలన్నీ పట్టించుకుంటారుగాని వ్యంత బావమరిది విషయం పట్టించుకునేదానికి మీకు తీరకలేదు. ఏదో మీకు వల్లగా తెలుసుకదా ఉపకారం చేస్తారని ఆశపడి వచ్చాడు."

"అబ్బ… సరే — వాణ్ణి పిలు."

అన్నాడు రామచంద్రం.

బావమరిదితో అరగంట సేపు మాట్లాడాడు. చివరకి

"నేను చూస్తాగా. నువ్వేం కంగారు పడకు. ఏదైనా అవసరైతే మాత్రం నీదే…."

"ఒకే" అన్నాడు బావమరిది. మర్నాడు తను ఊరెళ్ళిపోయాడు.

బావమరిది వచ్చి వెళ్ళిన నెల్లాళ్ల తర్వాత సుబ్బారావనే మిత్రుణ్ణి ఇంటిదగ్గర పదోసారి కలిశాడు రామచంద్రం.

"ఒరేయ్….మా ఆవిడ బెంగ తీరుపడలేకపోతున్నాడు. కాస్త ఆపని తొందరగా చేయించి పెడుదూ !". అన్నాడు సుబ్బారావుతో….

"ఆ విషయం నివ్వు మానిడానురా. మీ వాణ్ణి ఇవాళో రేపో రీ ఇన్‌స్టేట్ చేస్తూ ఆర్డర్సు ఇస్తారు. అయినా కాస్త జాగ్రత్తగా ఉండమన్నా. ఆ కంట్రాక్టర్ దగ్గర లంచం తీసుకున్నాడట. పని అవలేదట. వాడసలే అగ్గిరాముడు. వాణ్ణి పిలిపించి మాట్లాడి కేసు ఉపసంహరించుకునేట్టు చెయ్యడానికి తాతలు దిగొచ్చారు."

"ఏదీనే థాంక్సురా." అని ఓ తెల్ల కవరు సుబ్బారావు. ఒళ్లోపడేసి వెళ్లిపోయాడు. రామచంద్రం,

పెళ్ళానికి జరిగిన విషయం చెప్పాడు. ఆమె మొహం. వెయ్యి కాండిల్ బల్బులా వెలిగిపోయింది. మరో పదిరోజుల తర్వాత అతని బావమరిది సస్పెన్షన్ రివోక్ చేయించుకుని జాయినయ్యాడు.


**ఉపసంహారం :-**

నాల్గు నెలల తర్వాత తన బావమరిది కట్టిన రెండంతస్థులమేడ గృహప్రవేశానికి రామచంద్రం భార్యతో సహా వెళ్ళాడు. బావమరిది తన కిచ్చిన కొత్తబట్టలు, బహుమతులు అపురూపంగా తెచ్చుకున్నాడు.

**ప్రార్థన :-**

"దేవుడా !
రక్షించు నాదేశాన్ని
…. …. …. …. ….
…. …. …. …. ….
నీతుల రెండు నాల్కలు సాచి బుసలు కొట్టే
నిర్హేతుక కృపావర్షాలనుండి……"

—తిలక్.




## ఆత్మసందేశం

వెకిలిచేష్టల అపస్వరాల వీధిలో
వక్రనిశ్శబ్ద గదిలో
నా మదిలో - ధ్యాన సమాధిలో
నా వెన్నులోంచి ప్రవహించింది
ఆత్మగీతి నా ప్రకుటి మీద
తట్టి లేపింది విశ్వజ్యోతి
నేను - సిద్ధార్థుడ్నై
అగ్ని సరస్సులో పరిశుద్ధుడ్నై
తొలి సూర్యుడి కోసం
అర్ఘ్యం విడుస్తున్న తరుణంలో
గ్రహాల వద్ద జాబిల్లి నేత్రాలనుండి
నా దోసిట్లో రాలాయి తెల్లకలువలు
నా కవనం నుండి ఎగిరి వచ్చి
నా నగ్న హృదయాన్ని చుట్టుకున్నాయి
మందార రేకుల ఎలుపలు

— రాజు